నమస్తే తెలంగాణ
నల్లగొండ
5 | నల్లగొండ గురువారం 21 డిసెంబర్ 2023 | NALGONDA

చివ్వెంల మండలం మొగ్గయ్యగూడెం గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలిస్తున్న సీపీఓ వెంకటేశ్వర్లు(ఫైల్)

ఆకస్మిక తనిఖీలతో
అంతా సెట్‌ రైట్‌

సూర్యాపేట జిల్లాలో సడెన్ సర్‌ప్రైజ్ విజిట్
ప్రత్యేక కార్యక్రమం రూపొందించిన కలెక్టర్ వెంకట్రావ్

ప్రత్యేకాధికారి సహా మండలానికో ప్రత్యేక బృందం

ఈ నెల 14న చేపట్టి 1,426 చోట్ల సమస్యల గుర్తింపు

ఆరు రోజుల్లోనే 80 శాతం పరిష్కారం

సత్వలితాలిస్తున్న కార్యక్రమం

సూర్యాపేట కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ వినూత్నంగా చేపట్టిన సడెన్ సర్‌ప్రైజ్ విజిట్ కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తున్నది. ప్రత్యేకాధికారి సహా మండలానికో ప్రత్యేక బృందాన్ని నియమించగా ఈ నెల 14న తొలి విడుతగా 23 మండలాల్లో అధికారులు హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, తాసీల్దార్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు తదితర పలుచోట్ల చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో 1,426 సమస్యలను గుర్తించారు. 24వ తేదీ నాటికి వంద శాతం సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యం పెట్టుకోగా, ఆరు రోజుల్లోనే 80 శాతం పూర్తికావడం గమనార్హం. కాగా, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం నుంచి ఇబ్బందులు ఎదురుకాకుండా పారదర్శక పాలన కొనసాగేందుకు జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

–సూర్యాపేట, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ)

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందజేయాల్సిన సేవలను సకాలంలో, సక్రమంగా అందించాలనే ఉద్దేశంతో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ప్రత్యేక కార్యక్రమం రూపొందించారు. ప్రతి సోమవారం కలెక్ట రేట్ కార్యాలయంలో జరిగే ప్రజావాణికి జనం పెద్దఎత్తున వచ్చి వినతులు ఇస్తుం డడం, వాటిని సంబంధిత మండలాల అధి కారులకు పంపించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే వీటిలో కొన్ని మాత్రమే పరిష్కారమవుతున్నాయి. వాస్తవానికి ప్రజలు చేసే వినతుల్లో కొన్ని లీగల్‌గానో లేక ఇతర పంచాయతీల కారణంగా పరిష్కారా నికి నోచవు. కొన్ని మాత్రం వెంటనే పరిష్కా రమయ్యే అవకాశం ఉన్నా ఉద్యోగుల్లో నిర్లిప్తత కారణంగా పెండింగ్ ఉంటున్నాయి. అంతేకాకుండా వచ్చిన ఫిర్యాదులే మళ్లీ వస్తున్నాయి. వీటిని చక్కదిద్దేందుకు కలెక్టర్ సడెన్ సర్‌ప్రైజ్ విజిట్ పేరుతో కొత్త కార్య క్రమాన్ని ప్రారంభించారు. గతంలో ప్రతి మండలానికి నియమించిన స్పెషల్ అధికారి తోపాటు ఇతర ఉద్యోగులతో బృందాలను నియమించారు. వీరితోపాటు తనిఖీలు సక్ర మంగా, పారదర్శకంగా కొనసాగేందుకు ఇద్దరు అదనపు కలెక్టర్లు కూడా ఆకస్మిక తనిఖీల్లో పాల్గొంటున్నారు.

అధికారులు, ఉద్యోగుల్లో మార్పు..

సడన్ సర్‌ప్రైజ్ విజిట్‌తో అధికారులు, ఉద్యో గులు, సిబ్బందిలో స్పష్టమైన మార్పు కనిపి స్తున్నది. కలెక్టర్ ఆదేశాలతో ఈ విజిట్‌కు కేవలం ఐదు నిమిషాల ముందే సమాచారం ఇస్తుండగా ఉద్యోగులు అయోమయానికి గురి కావడం, ఇండ్ల వద్దే ఉన్న ఉద్యోగులు, సిబ్బంది హుటాహుటిన విధులకు వస్తున్నారు. ఈ నెల 14న జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సడెన్ సర్‌ప్రైజ్ విజిట్‌లో పలు అంగన్‌వాడీ సెంటర్లలో సిబ్బంది అందుబాటులో ఉండకపోవడం, విద్యార్థులు, ఇతర లబ్ధిదారులకు గుడ్లు ఇవ్వక పోవడం, హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్లలో సిబ్బంది అందుబాటులో లేకపోవడం, పాఠ శాలల్లో టీచర్ల డుమ్మాలు, గ్రామపంచాయతీ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం లాంటి సమస్యలను గుర్తించారు.

ఇప్పటికే 1,426 సమస్యల గుర్తింపు..

జిల్లాలో ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే 1,426 సమస్యలను గుర్తించగా, ఇప్పటి వరకు 80 శాతం అంటే 1,201 సమస్యలు పరిష్కారమయ్యాయి. సమస్యలను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా విభ జించగా ఏ, బీ కేటగిరీల్లో 954 సమస్యలు కేవలం రెండు రోజు ల్లోనే పరిష్కారం కాగా, సీ కేటగి రీలో 290 పరిష్కారం కాగా, కొన్ని పరిష్కారం దశలో ఉన్నాయి. డీ కేటగిరీలో 182 మందిలో మార్పు కనిపించకపోవడంతో సంబంధిత జిల్లా అధికారులు వారికి మెమోలు జారీ చేస్తున్నారు.

సక్రమంగా పని చేయకుంటే చర్యలు తప్పవు

సడెన్ సర్‌ప్రైజ్ కార్యక్రమాన్ని నెలలో ఎన్ని సార్లైనా చేపడతాం. అధికారులు, ఉద్యోగులు సక్రమంగా పనిచేయాలి. ఎవరైనా తప్పుడు మార్గాల్లో ఉంటే వెంటనే మారాలి. లేదంటే కఠిన చర్యలు తప్పవు. ప్రజలకు సత్వర సేవలను సక్రమంగా అందించ డమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఈ నెల 14న చేపట్టిన ఆకస్మిక తనిఖీలో ఉద్యోగులు, సిబ్బంది పనితీరు తెలిసింది. ఈసారి ఫర్టిలైజర్ షాపులు, రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికలు, జూనియర్ కళాశాలలు, వ్యవసాయ మార్కెట్లతో పాటు ఇతర సంస్థలను విజిట్ చేస్తాం.

–కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, సూర్యాపేట

కోదాడ ఆర్టీసీ డిపోకు అవార్డు

అవార్డు అందుకుంటున్న కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీహర్ష

కోదాడటౌన్, డిసెంబర్ 20 : కోదాడ ఆర్టీసీ డిపోకు వెండి బహుమతి లభించింది. ఇంధన పొదుపు విభాగంలో రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవల ప్‌మెంట్ కార్పొరేషన్ హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో బుధవారం ఈ అవార్డును కోదాడ డీఎం శ్రీహర్షకు అందజేసింది. కోదాడ ఆర్టీసీ అధికారులు సుగుణాకర్, శివకుమారి, జీఎం రావు, రంజాన్ పాల్గొన్నారు.

చేనేత కళాఖండాలకు
రాష్ట్రపతి ఫిదా

నేతన్నలను పదేపదే మెచ్చుకున్న ద్రౌపది ముర్ము

భూదాన్ పోచంపల్లిలో చేనేత కళాకారులు తయారు చేసిన చీరను పరిశీలిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

నేత కళాకారుల కృషి గొప్పదని కితాబు

తొలుత శ్రీరంజన్ సిల్క్ సెంటర్ సందర్శన

ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఔన్నత్యం ఉట్టిపడేలా పెవిలియన్ థీమ్

అన్ని చేనేత స్టాళ్లను సందర్శించిన రాష్ట్రపతి

వాటి గొప్పతనం, ప్రత్యేకతను సావధానంగా విన్న ద్రౌపది

వినోబా భావేకు నివాళి.. ఫొటో ఎగ్జిబిషన్ తిలకింత

నేత కార్మికులు, అవార్డు గ్రహీతలతో సమావేశం

రెండు గంటలకు పైగా గడిపిన రాష్ట్రపతి

సమర్థంగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాగం

పోచంపల్లిలో ఐదెంచెల పోలీస్ భద్రత

భూదాన్‌పోచంపల్లి చేనేత కళాకారులు రూపొందించిన కళాఖండాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిదా అయ్యారు. అబ్బురపరిచే విభిన్న చేనేత చీరల అందాలను చూసి ఆమె మంత్ర ముగ్ధులయ్యారు. పెవిలియన్ థీమ్ పేరుతో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను సందర్శించి అభినందించారు. రాష్ట్రపతి బుధవారం భూదాన్ పోచంపల్లిలో పర్యటించారు. సుమారు రెండు గంటలకు పైగా ఇక్కడే గడిపారు. అనంతరం సభకు హాజరై ప్రసంగించారు. పదే పదే చేనేత రంగాన్ని, పోచంపల్లి చీరలను ప్రశంసించారు. తెలంగాణ చీరల ప్రఖ్యాతిని మెచ్చుకున్నారు. చేనేత వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

–యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ)/భూదాన్‌పోచంపల్లి

శీతాకాల విడిదిలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం పర్యటించారు. షెడ్యూల్ సమయం కంటే పది నిమిషాల ముందే 10:28 గంటలకు మూడు ప్రత్యేక ఆర్మీ విమానాల్లో పోచంపల్లికి చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్ పక్కనే ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో రాష్ట్రపతి ల్యాండ్ అయ్యారు. ఆమెకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కేంద్ర జౌళి శాఖ కార్యదర్శి రచన షా, కలెక్టర్ హనుమంతు కె.జెండగే ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి తొలుత భారీ కాన్వాయ్‌తో శ్రీ రంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్‌ను సందర్శించారు. అక్కడ దారం తయారీ నుంచి వస్త్రం తయారు చేసే ప్రక్రియను పరిశీలించారు. పట్టుగూళ్ల నుంచి పట్టు తీయం, ఆసు పోయడం, రంగులు అద్దడం, చిటికీ తిప్పడం, చీరలు నేయడం తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు.

షెడ్యూల్‌లో మార్పులు..

రాష్ట్రపతి షెడ్యూల్‌లో పలు మార్పులు జరిగినట్లు అధికారులు చెప్పారు. వాస్తవానికి పట్టణంలోని టూరిజం సెంటర్, ఆచార్య వినోబా భావే భవనానికి వెళ్తారని భావించారు. అంతేకాకుండా ప్రత్యేకంగా ఎంపిక చేసిన నాలుగు చేనేత కుటుంబాలు, మాస్టర్ వీవర్, విక్రయదారుల ఇండ్లకు వెళ్తారని అనుకున్నారు. ఇక్కడ చేనేత వృత్తి, చీర తయారీ విధానం, వారి స్థితిగతులు, మార్కెటింగ్ గురించి తెలుసుకుంటారని భావించారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు. కానీ చివరగా రాష్ట్రపతి షెడ్యూల్‌లో శ్రీరంజన్, బాలాజీ ఫంక్షన్ హాల్ కార్యక్రమాలు మాత్రమే ఉండటంతో మిగతా వాటిని రద్దు చేశారు.

చేనేత కళాకారులు ప్రత్యేకంగా రూపొందించిన వస్త్రాల ప్రదర్శన

చరఖాలపై చేనేత కళాకారుల పనితీరును పరిశీలిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అన్ని ఏర్పాట్లు..

రాష్ట్రపతి పర్యటన నేప థ్యంలో ఇబ్బందులు తలెత్త కుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. వీఐపీ లకు రెస్ట్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఫంక్షన్ హాల్‌లో అన్ని చోట్ల షామియానాలు వేశారు. సభప్రాంగణానికి చేరుకోవడా నికి రాష్ట్రపతి కోసం ప్రత్యేక ద్వారం, ఇతర వీఐపీలు, కార్మి కులు వచ్చేందుకు వేర్వేరు ద్వారాలు ఏర్పాటు చేశారు. చేనేత వైభవం ప్రతిబింబిం చేలా ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు, చేనేత చీరల డిజైన్ల ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఐదెంచెల భద్రత..

భారత ప్రథమ పౌరురాలు పర్య టన నేపథ్యంలో పోలీసు బలగాలు గట్టి చర్యలు చేపట్టాయి. పోచంప ల్లిని తమ ఆధీనంలోకి తీసుకు న్నాయి. ఐదెంచల వ్యవస్థను అమలు చేశాయి. అడుగడుగునా పోలీస్ నిఘా ఉంచాయి. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. పదుల సంఖ్యలో మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశారు. పాస్‌లు ఉంటేనే లోపలికి అనుమతించారు. భద్రతా కారణాల రీత్యా పెన్నులు, కీ చైన్లు, ఫోన్లు లోప లికి అనుమతించలేదు. సీపీ సుధీర్ బాబు, డీసీపీ రాజేశ్‌చంద్ర ఏర్పాట్లను పరిశీలించారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ విజేత నల్లగొండ

మిర్యాలగూడ, డిసెంబర్ 20 : 67వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బాలురు, బాలి కల విభాగంలో నల్లగొండ జిల్లా జట్లు విజేతగా నిలి చాయి. ఈ నెల 18 నుంచి మిర్యాలగూడలో జరుగు తున్న బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ముగిశాయి. విజేతలకు మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వాసుదేవరావు మాట్లా డుతూ గ్రూప్ ఈవెంట్స్‌లో బాలురు, బాలికల విభా గంలో నల్లగొండ జిల్లా జట్లు బంగారు పతకాలు, ఇండి విజువల్ ఈవెంట్స్‌లో వి.శశాంక్ బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. జి.చందన, పి.వెంకటసాయి, వైష్ణవి జాతీయస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. కార్యక్ర మంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టి.ప్రశాంత్, ఎంబీఏ గౌరవ అధ్యక్షుడు జి.అంజయ్య, అధ్యక్షుడు నవీన్, జిల్లా కోచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొందిన నల్లగొండ జిల్లా జట్లకు బహు మతులు అందిస్తున్న బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు

గురుకుల అడ్మిషన్లకు ఆహ్వానం

నల్లగొండ, డిసెంబర్ 20 : రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఇంగ్లిష్ మీడియం ఐదో తరగతిలో ప్రవే శానికి ఈ నెల 18 నుంచి వచ్చే నెల 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలని సాంఘిక సంక్షేమ రీజనల్ కో ఆర్డినేటర్ అరుణకుమారి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 11, 2024న ఆయా కేంద్రాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 4 తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. రూ.100 చెల్లించి http/tswreis.ac.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి
నిరంతరం కృషి

బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

- రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం
- తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- తిరుమలగిరిలో నియోజకవర్గ స్థాయి సమావేశం

బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, ఆ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

తిరుమలగిరి, డిసెంబర్ 20 : రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరం తరం కృషి చేస్తానని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధ వారం తిరుమలగిరిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో కేసీఆర్ తనను తుంగతుర్తి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రటిం చారని తెలిపారు. ఇక్కడి నుంచి రెండు పర్యా యాలు గెలిచి కేసీఆర్ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించా నని చెప్పారు. అలాగే వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు. నెరెలు బారిన నేలలకు జలసిరులు తీసుకొచ్చి పల్లెల్లో పచ్చని పంటలు పండేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. గతంలో ఎన్నడూ జరుగని అభి వృద్ధిని చేసినట్లు చెప్పారు. సమైక్య పాలనలో కక్షలు, కొట్లాటలతో ఉన్న ఈ ప్రాంతంలో ప్రగతి పరుగులు పెట్టించి ప్రశాంత వాతావ రణం నెలకొల్పినట్లు గుర్తుచేశారు.

కార్యకర్తలు అధైర్యపడొద్దు..

కార్యకర్తలు అధైర్యపడొద్దని ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సూచించారు. తాను ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. బీఆర్ఎ స్‌ను మరింతగా బలోపేతం చేద్దామన్నారు. ప్రజాతీర్పును గౌరవించి ఐదేండ్లపాటు ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తా మని అన్నారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ అసత్య ప్రచారాలను తిప్పికొట్ టడంలో బీఆర్ఎస్ శ్రేణులు విఫలం కావటం వల్లే ఓటమి చెందాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసత్య ప్రచారా లను తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచిం చారు. అందరూ ఐక్యంగా ఉండి ఏకతా టిపై నడువాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేండ్ల తరువాత రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసి పోవడం ఖాయమన్నారు.



హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

కాంగ్రెస్ హయాంలోనే ఇసుక మాఫియా

ఇసుకపై అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచా రాలు చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ.5 వేల కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే ఇసుక మాఫియా జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ లను అమలుచేయకుంటే ప్రజాక్షే త్రంలో నిలబెడుతామని హెచ్చరిం చారు. సమావేశానికి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్ రావు, రైతుబంధు సమితి జిల్లా కన్వీ నర్ రజాక్, మున్సిపల్ చైర్మన్లు, మండ లాల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీ సీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ ఎస్ గ్రామశాఖలు, అనుబంధ శాఖల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనవరిలో ఆపరేషన్ స్మైల్ స్పెషల్ డ్రైవ్

నెల రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- బాలలకు మంచి భవిష్యత్ ఇవ్వడం అందరి బాధ్యత
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి : ఎస్పీ రాహుల్ హెగ్డే

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, డిసెంబర్ 20 : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిరోధం, తప్పిపోయిన బాలల గుర్తింపు, నిరాదరణకు గురైన పిల్లల సంరక్షణ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి సంవ త్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. జనవరి నెలలో నిర్వహించనున్న 10వ విడుత ఆపరేషన్ స్మైల్‌కు సంబంధించి అధికారులతో ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా పోలీసు కార్యాల యంలో అధికారులతో సమన్వయ సమా వేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, లక్ష్యం కోసం పని చేయాలని అన్నారు. జిల్లాలో ఆపరేషన్ స్మైల్ నిర్వహణకు సూర్యాపేట సబ్ డివిజన్, కోదాడ సబ్ డివిజన్ వారీగా పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ పోలీస్ టీమ్స్ చైల్డ్ వెల్ఫేర్, లేబర్ డిపార్ట్‌మెంట్, హెల్త్ డిపా ర్ట్‌మెంట్, పోలీస్ టీమ్స్, ఐసీడీఎస్, భరోసా సెంటర్ సిబ్బంది సమన్వ యంతో పని చేసి నిరాదరణకు గురైన పిల్లలను గుర్తించాలన్నారు. మెకానిక్ షాప్స్, ఇండస్ట్రీలు, వలస కూలీలు, ఇటు కల తయారీ పరిశ్రమలు, మైన్స్, హోటళ్లు, దాబాలు, ఇతర అవుట్ లెట్స్ గోదాములు వంటి వాటిల్లో ఆకస్మిక తని ఖీలు నిర్వహించాలని సూచించారు. బాలలను వేధింపులకు గురి చేసినా, వెట్టి చాకిరీ చేయిస్తున్నా అలాంటి వారి సమా చారాన్ని పోలీసులు, చైల్డ్ వెల్ఫేర్ అధికా రులకు అందజేయాలని ఎస్పీ కోరారు. సమాచారాన్ని డయల్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం అందించాల న్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి, సీడబ్ల్యూసీ చైర్మన్ రమణారావు, లేబర్ కమిషనర్ మంజుల, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, జిల్లా సంక్షేమాధికారి జ్యోతిపద్మ, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు రవి కుమార్, నాగరాజు, నాగుల్ మీరా, పోలీస్ రెస్క్యూ టీమ్ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

రామగిరి, డిసెంబర్ 20 : నల్ల గొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకు లను అతిథి అధ్యాపకులతో భర్తీ చేస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సము ద్రాల ఉపేందర్ బుధవారం ప్రకట నలో తెలిపారు. అర్హులు ఈనెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలుగు-1, బీబీఏ(ఈ-కామర్స్)-1 పోస్టు ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు. దరఖాస్తు చేసిన వారికి ఈనెల 23న ఉదయం 10:30 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫి కెట్లు తీసుకురావాలని సూచించారు. నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.